నత్తనడకన రైల్వే వంతెన నిర్మాణ పనులు



ఘట్‌కేసర్‌లో జేఏసీ ఆధ్వర్యంలో నిరసన

ఘట్‌కేసర్: నత్తనడకను తలపిస్తున్న రైల్వే వంతెన పనుల నిర్లక్ష్యంపై జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వంతెన వద్ద నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ చేపట్టి అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. పలువురు మాట్లాడుతూ.. దశాబ్దకాలంగా వంతెన పనులు కొనసాగుతుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే నిధులు మంజూరు చేసి వంతెన పనులు పూర్తి చేయాలన్నారు. జేఏసీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, మాజీ ఎంపీపీలు శ్రీనివాస్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ స్థానికులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం


ఫిర్యాదులు తీసుకుంటున్న అధికారులు


ఘట్‌కేసర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏడీఈ విజయ్‌కుమార్‌రెడ్డి

మేడ్చల్‌రూరల్: విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించి మెరుగైన సేవలు అందిస్తామని మేడ్చల్ ట్రాన్స్‌కో ఎండీ రాజమల్లేష్ అన్నారు. మేడ్చల్ పారిశ్రామికవాడలోని విద్యుత్ కార్యాలయంలో ఆదివారం విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పలువురు విద్యుత్ సమస్యలు తీర్చాలంటూ ఫిర్యాదులు అందజేశారు. ప్రధానంగా ఇళ్లపై ఇంటి సమీపంలో ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని, అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుచేసి లో ఓల్టేజీ సమస్య తీర్చాలన్నారు. సిబ్బంది సకాలంలో స్పందించి సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. ఏఈ రాంబాబు, సిబ్బంది ఉన్నారు.

దరఖాస్తుల స్వీకరణ..

ఘట్‌కేసర్: విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరిస్తామని ఏడీఈ విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఘట్‌కేసర్ సబ్ డివిజన్ విద్యుత్ కార్యాలయంలో ఆదివారం వినియోగదారులు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ సమస్యలపై వినియోగదారుల నుంచి మొత్తం 13 దరఖాస్తులను స్వీకరించారు. ఏఈలు బలరాంనాయక్, ప్రదీప్‌కుమార్, హరినాథ్, సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

చెడు వ్యసనాలపై పోరాటం



మాట్లాడుతున్న జిల్లా సంక్షేమ అధికారి శారద

ఘట్‌కేసర్: మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంత ముఖ్యమో మాదక ద్రవ్యాల వ్యసనాలపై పోరాటం చేయడం అంతే ముఖ్యమని జిల్లా సంక్షేమ అధికారి శారద అన్నారు. ఘనాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం మాదక ద్రవ్యాల వినియోగంపై కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చెడువ్యసనాలతో ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా జీవితంలో దిగజారిపోతారన్నారు. వీటిపై ప్రజలకు అవగాహన పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జిల్లా వైద్యాధికారి ఇశయ్య, ప్రతిమా, కేపీఆర్ఐటీ డైరెక్టర్ భట్టాచార్య, ఎస్సై శేఖర్, రఘురాంరెడ్డి, కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

సందడిగా సదర్ సమ్మేళనం


సదర్ సమ్మేళనంలో వజ్రేష్‌యాదవ్


కనువిందు చేసిన దున్నరాజులు

పోచారం: దీపావళి తర్వాత యాదవులు నిర్వహించుకునే సదర్ సమ్మేళనాన్ని కొర్రెములలో యాదవ సంఘం నాయకుడు గోపు బాలరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బలమైన దున్నలను పూలదండలు, గజ్జలు, ముత్యాల మాలలు, పసుపు, కుంకుమలు, పట్టువస్త్రాలతో అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. దున్నలతో కుస్తీ పడుతూ విన్యాసాలు, డ్యాన్సులు చేయిస్తూ ఫుల్‌జోష్‌తో సంబరాలు చేసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి, నాయకులు నర్సింహ, గణేష్, యాదవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి


సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం నాచారం న్యూ అంబేడ్కర్‌నగర్ కాలనీలో రూ.20 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్‌తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అవసరమైన చోట డ్రైనేజీలు, తాగునీటీ లైన్లు, సీసీరోడ్లను వేయిస్తున్నామని తెలిపారు. నమిలికొండ భూపాల్‌రెడ్డి, విఠల్‌యాదవ్, బుచ్చన్నగౌడ్; రామకృష్ణ, అశోక్, గణేష్ మంగోల్ శివ, రాంచందర్, మారయ్య, పాండు నాయక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ కొలను పరిశీలన


పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

మౌలాలి : బీహార్ ప్రాంతవాసులు నిర్వహించుకునే ఛట్ పూజ ఈనెల 7న ఉండటంతో బండచెరువు వద్ద బతుకమ్మ కొలను పరిశుభ్రత పనులను వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పరిశీలించారు. శుభకార్యానికి కొలను అందేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆమె సూచించారు.

కీసరగుట్టకు భక్తుల తాకిడి

- సెలవుదినం కావడంతో పెరిగిన రద్దీ
- కార్తీకమాసం ప్రత్యేక పూజల్లో భక్తులు


దేవాలయంలో కొలువైన ఉత్సవమూర్తులు


లింగాభిషేకం.. స్వామి సన్నిధిలో కార్తీకదీపం

కీసర: కార్తీకమాసంతో పాటు సెలవుదినం కావడంతో ఆదివారం కీసరగుట్టకు భక్తుల తాకిడి పెరిగింది. ఆదివారం తెల్లవారుజాము నుంచే వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున భక్తులు కీసరగుట్టకు వచ్చి స్వామివారి దర్శనం చేసుకునేందుకు క్యూలైన్లలో నిలుచున్నారు. కార్తీకమాసోత్సవాల్లో భాగంగా ఆదివారం గర్భాలయంలో కొలువైన శ్రీ స్వామివారికి క్షీరాభిషేకాన్ని పండితులు కనుల పండువగా నిర్వహించారు.

యాగశాల వద్ద కార్తీకదీపాలు..

గర్భాలయంలో కొలువైన స్వామివారి దర్శనానంతరం భక్తులు యాగశాల మండపం వద్ద కార్తీక దీపాలు వెలిగించడంతో పాటు కీసరగుట్ట ఆంజనేయస్వామి దేవాలయం పరిసరాల్లో ఉన్న శివలింగాలకు పాలు, పెరుగు తదితర పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి కార్తీక దీపాలు వెలిగించారు.

ఏడాదిపాటు మంచి జరుగుతుంది..

కార్తీకమాసంలో శివుడిని దర్శించుకుంటే ఏడాదిపాటు భక్తులకు మంచి జరుగుతందన్న నమ్మకం అనాదిగా వస్తుందని పండితులు చెబుతున్నారు. రెండో రోజు పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం, ఈవో సుధాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

నేడు సాముహిక దీపోత్సవం..

కార్తీక సోమవారం సందర్భంగా నేడు కీసరగుట్టలో సాయంత్రం 6 గంటలకు సాముహిక దీపోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ హాజరుకానున్నట్లు ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం, ఈవో సుధాకర్‌రెడ్డిలు ప్రకటించారు.

నాటకోత్సవాలు..

కీసర: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా నాటకోత్సవాలు ఆకట్టుకున్నాయి. శ్రీ వినాయక సురభి నాట్యమండలి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించిన ×మాయాబజార్₹ నాటకాన్ని ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం, ఈఓ సుధాకర్‌రెడ్డిలు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. దేవాలయ సూపరిండెంట్ గట్టు రాజన్న తదితరులు పాల్గొన్నారు.


నాటకంలోని ఓ సన్నివేశం


దర్శనం కోసం వేచి చూస్తున్న భక్తులు

చికిత్స పొందుతున్న వృద్ధురాలి మృతి


మృతిచెందిన రాములమ్మ

ఘట్‌కేసర్: ఆటోతో యాక్టీవాను ఢీకొన్న ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న వృద్ధురాలు మరణించిన ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ పరుశురాం తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ పట్టణం ఈడబ్ల్యూఎస్ కాలనీకి చెందిన కుంభం రాములమ్మ(95)ఆదివారం ఉదయం ఇంటి ముందు కూర్చొని ఉంది. అదే కాలనీకి చెందిన మహ్మద్‌ఖాజా గరీబ్ నవాబ్ ఇంటి ముందున్న యాక్టీవాను ఢీకొట్టడంతో ఆ వాహనం ఆమెపై పడింది. ఈ ఘటనలో తీవ్రగాయాలు కావడంతో మేడిపల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాములమ్మ ఆదివారం సాయంత్రం మృతి చెందింది. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీసీ కెమెరాల మరమ్మతుకు విరాళం


సీఐకి చెక్కును అందజేస్తున్న సత్తిరెడ్డి, చిన్నఫ్‌రెడ్డి

కీసర: కీసర గ్రామానికి చెందిన నూకల గూడెం సత్తిరెడ్డి, చిన్నఫ్‌రెడ్డి, 'శ్రీసాయి రామ్ ఫౌల్ట్రీ ఇండస్ట్రీస్ అండ్ ఎస్ఎల్‌పీ ఇన్‌ఫ్రా అండ్ డెవలపర్స్' కీసర పోలీస్‌స్టేషన్ పరిధి కీసరలోని 95 సీసీ కెమెరాల మరమ్మత్తులకు రూ.75,000 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సీఐ వెంకటయ్య మాట్లాడుతూ.. ప్రజల భద్రత కోసం మరికొందరి సహకారం అవసరముందన్నారు.

ప్రత్యేక పూజలు



మల్లాపూర్: యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి కార్తీకమాసం సందర్భంగా ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి వేదపండితులు ఆశీర్వచనం చేశారు. ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ గ్రేటర్ నేత సాయిజెన్‌శేఖర్, మహేష్‌గౌడ్, భూపాల్‌రెడ్డి, విఠల్‌యాదవ్ ఉన్నారు.

ఓటే మనకు పదునైన ఆయుధం



ఘట్‌కేసర్: ఓటు కత్తికంటే పదునైనదని, దాని సాయంతో పోరాడి రాజులౌతారో, అమ్ముకని బానిసలౌతారో ఆలోచించుకోవాలని కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రహమాన్ అన్నారు. ఆదివారం అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాజ్యాంగ స్ఫూర్తిగా నేటి యువత ముందుకు వెళ్లాలని, అంబేడ్కర్ ఆలోచన విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సామాజిక అణచివేత, అంటరానితనం నిర్మూలనకు అంబేడ్కర్ కృషి చేశారన్నారు. బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీలు కలిస్తే బహుజన రాజ్యాధికారం లభిస్తుందని చెప్పారు. దాసు, నర్సింగ్‌రావు, రాందాసు, నారాయణ, శ్రీనివాస్, సత్యం, రాజేష్‌కుమార్, వెంకటేశ్వర్‌రావు, మల్లేష్, గణేష్, ఉపేందర్, విష్ణు, భరత్, సచిన్, ప్రవీణ్, ఫరాన్, మోహిస్సాన్ పాల్గొన్నారు.

చీర్యాల నరసింహస్వామి సేవలో

రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్


నవీన్‌మిట్టల్ దంపతులకు స్వామివారి చిత్రపటాన్ని బహూకరిస్తున్న దృశ్యం

కీసర: కార్తీకమాసం మొదటి ఆదివారం సందర్భంగా చీర్యాల లక్ష్మీనరసింహస్వామి సేవలో రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్‌శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఉదయం దేవాలయానికి విచ్చేసిన నవీన్‌మిట్టల్ దంపతులకు ఆలయ పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామివారి ప్రత్యేక పూజల అనంతరం మిట్టల్ దంపతులకు ఆలయ పండితులు స్వామివారి ఆశీర్వచనం చేసి మహాప్రసాదం అందజేశారు. ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరిగౌడ్ స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



రామంతాపూర్: భగాయత్ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పన, భూగర్భ డ్రైనేజీల సమస్యను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో సీఎం రేవంత్‌రెడ్డి భగాయత్ బస్తీ, కాలనీలో మౌలిక సదుపాయాల కల్పన డ్రైనేజీల నిర్మాణానికి రూ. 52 లక్షలు మంజూరు చేయించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బాలకృష్ణ కాలనీలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. రాజకీయాలకు తావు లేకుండా నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టడానికి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సీఎం దృష్టికి తీసుకెళ్తున్నారన్నారు. టీపీసీసీ అధికార ప్రతినిధి మహ్మద్ తోఫిక్, మహ్మద్ రఫీక్, శ్రీకాంత్ యాదవ్, సుర్వి మురళీగౌడ్, ఉపేందర్‌రెడ్డి, నామ్‌రాజిరెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

గౌతంనగర్: బీజేపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభిస్తుందని గౌతంనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఎస్. లక్ష్మణ్‌రావు అన్నారు. సభ్యత్వ నమోదులో భాగంగా ఆదివారం డివిజన్ పరిధిలోని ఉత్తమ్‌నగర్, దయానంద్‌నగర్ తదితర ప్రాంతాల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటికి తిరుగుతూ బీజేపీ సభ్యత్వ నమోదును చేపట్టారు. పార్టీ నేతలు బండారి రవి, బలరామ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కీసర: రాంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ రామాలయం ఫీడర్ మరమ్మతుల కారణంగా నేడు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30ల వరకు రాంపల్లి గ్రామం, ఎలిఫెంట్ ఎన్‌క్లేవ్, శుభం కాలనీ, వీఎస్టీకాలనీ, సాయిబాబానగర్, రాయల్‌ఫ్రైడ్ ఎన్‌క్లేవ్, ద్వారకా రెసిడెన్సీ, సిలికాన్, అప్పనగర్, షిరిడీసాయినగర్, వీఆర్ఆర్, జై భవానీ, రోస్ గార్డెన్, భగత్‌సింగ్ కాలనీల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించాలని కీసర విద్యుత్ ఏఈ మురళీకృష్ణ తెలిపారు.

సమాచార లోపం

వెలవెలబోయిన విద్యుత్ వినియోగదారుల దినోత్సవం


అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న వినియోగదారులు

శామీర్‌పేట్: శామీర్‌పేట్ సబ్‌స్టేషన్‌లో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల దినోత్సవం వెలవెలబోయింది. వినియోగదారుల దినోత్సవంపై సమాచారం అందకపోవడంతో విద్యుత్ వినియోగదారులు హాజరు కాలేదు. ఈ కార్యక్రమంలో ఈడీఈ అశోక్‌రావు, ఏఈలు వెంకటనారాయణ, సబ్ ఇంజినీర్ శ్రీధర్, దినకర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కార్తీక వనభోజనాలు


వనభోజనాల్లో నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి

కీసర: నాగారం మున్సిపల్ రాంపల్లి ఆర్ఎల్‌నగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్తీక వనభోజనాల్లో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్తీకమాసంలో వన భోజనాలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్తా, సుమారు 300 మంది ఆర్యవైశ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శబరికి అయ్యప్పల పాదయాత్ర


అయ్యప్పస్వాములతో ఎమ్మెల్యేలు రాజశేఖర్‌రెడ్డి, మల్లారెడ్డి

మల్కాజిగిరి: నగరం నుంచి శబరిమలకు పాదయాత్ర చేపట్టిన అయ్యప్ప స్వాములకు మల్కాజిగిరి,మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్‌రెడ్డి, మల్లారెడ్డిలు కర్నూల్ జిల్లా దూపాడు వద్ద కలిసి సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని అయ్యప్పస్వాములు వేణుగోపాల్ గురుస్వామి ఆధ్వర్యంలో పాదయాత్ర చేస్తున్నారని, అయ్యప్ప దీక్ష కఠినతరమైనా దీక్ష తీసుకున్న వారికి క్రమశిక్షణ, నైతిక విలువలు, సేవాభావాన్ని నేర్పిస్తాయన్నారు.

బీరప్ప దేవాలయంలో అలయ్ బలయ్


కార్యక్రమంలో పాల్గొన్న కురుమసంఘం సభ్యులు

మల్లాపూర్: దీపావళి పండుగను పురస్కరించుకుని సూర్ణం రాజేష్ ఆధ్వర్యంలో మల్లాపూర్ బీరప్ప దేవాలయం వద్ద అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించారు. గొంగడి, రుమాళ్లు కప్పి అందరిని సత్కరించారు. రేవూరి కిష్టయ్య, మల్లేష్, బక్కయ, గట్టయ్య, శ్రీనివాస్, పర్వతాలు మల్లేష్, వీరేష్, శ్రీశైలం, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

కురుమ సామాజికవర్గ అభివృద్ధికి కృషి


ఎంపీ ఈటలతో కురుమ సంఘం నేతలు

రామంతాపూర్: ఉప్పల్ కురుమ సంఘం నూతనంగా ఎన్నికైన కమిటీ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను ఆదివారం కలిసి గొంగడి, రుమాలతో సత్కరించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కురుమ సామాజిక వర్గం రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీజేపీ రాష్ట్ర నాయకులు గొరిగే కృష్ణ, కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గొరిగే మల్లేష్, కురుమ రేవల్లి రాజు, వెలుగుగుట్ట దేవస్థానం చైర్మన్ రఘు, సోమ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

మల్లాపూర్: బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం, కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటీమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రాహ్మణులంతా కలిసి ఒక చోటా కార్తీక వన భోజనాలు చేయటం ఐక్యతకు ప్రతీక అని అన్నారు. ఐకమత్యంతో ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ వాణీ, సముద్రాల వేణుగోపాల్‌చారి, టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.